## యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతాం...

- విద్యార్థులు యోగ సాధన చేస్తే ఏకసంతా గ్రహీలు అవుతారు
- ఎంపీడీవో ఆధ్వర్యంలో యోగ సాధన విజయవంతం




**కూనవరం,పెన్ పవర్,జూన్ 21.**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండలంలోని కోతులగుట్ట (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు మెగా యోగా కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆశీర్వాదం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగ సాధన విశిష్టతను వివరిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని,యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి,ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంపొందించుకోవచ్చునని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు యోగ సాధన పై శ్రద్ధ చూపితే ఏకాగ్రత పెరిగి విద్యలో ఏక సంతాగ్రహీలు అవుతారని యోగ సాధన అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు,బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర,డిప్యూటీ ఎంపీడీవో జగన్నాధరావు,మండల స్థాయి అధికారులు,వివిధ శాఖల ఉద్యోగులు,విద్యార్థులు,పీడీలు, పీటీలు,ఉపాధ్యాయులు,వాలంటీర్లు,అంగన్‌వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,గ్రామసచివాలయ సిబ్బంది,ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## యోగాతో ప్రజారోగ్యాన్ని కాపాడుకుందాం. ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 21:** యోగాతో ప్రజారోగ్యాన్ని కాపాడుకోవాలని





ప్రతి ఒక్కరు యోగాభ్యాసంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఛత్రపతి శివాజీ సెంటర్ లో ఆదివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలు, అధికారులతో కలిసి యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగ సాధన చేయాలని, ఒక నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకోవాలని,తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్లు అన్నిటిని వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు. చత్రపతి శివాజీ కోడెల నుంచి రోడ్డును విశాలంగా నిర్మించి జాతీయ రహదారికి అనుసంధానం చేస్తామని తెలిపారు.అన్ని ప్రాంతాల్లోనూ అందుబాటులో ఉండే విధంగా యోగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పి4లో భాగంగా సుమారు కోటి రూపాయల వ్యయంతో పురపాలకసంఘం ఆధ్వర్యంలో యోగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు, పురుషులు వేరువేరుగా చేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ప్రధాని మోడీ ఆరోగ్య భారతదేశం కోసం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో యోగాంధ్ర, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు బృహత్తర కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. స్థానికంగా ఆరోగ్య తాడేపల్లిగూడెం సాధనకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద కార్యకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ ఎం సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు,ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, పట్నాల రాంపండు, అధికారులు, కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం - అట్లు సేవించినయెడల కఠిన చర్యలు తప్పవు.

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ స్వరాజ్యలక్ష్మి

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 21**:తాడేపల్లిగూడెం ఆదివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడమైనది ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అనుమతించిన పర్మిట్ రూముల్లో మాత్రమే మద్యం సేవించుటకు అనుమతి కలదు అని అట్లు కాక బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఎడల వారిని అరెస్టు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించెదమని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీమతి స్వరాజ్యలక్ష్మి తెలియజేశారు. కావున ఈ విషయాన్ని అందరూ గుర్తుతెరిగి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని ఆమె తెలియజేశారు.




# రెవెన్యూ డే వేడుకలు ఘనంగా నిర్వహణ





- ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలి
- అడహక్ కమిటీ చైర్మన్ ఫయాజ్ భాష

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 21:**పోలవరం జిల్లాలోని ప్రతి రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సమిష్టిగా పనిచేయాలని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అడహక్ కమిటీ చైర్మన్ షేక్ ఫయాజ్ భాష (జిలాని) అన్నారు. ఆదివారం రంపచోడవరం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన రెవెన్యూ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సీహెచ్ బాలాజీ, మారేడుమిల్లి తహసీల్దార్ అమ్మాజీ పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సీహెచ్ బాలాజీ మాట్లాడుతూ నూతన పోలవరం జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ రెవెన్యూ సేవలను సమర్థవంతంగా అందించేందుకు శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.మారేడుమిల్లి తహసీల్దార్ అమ్మాజీ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేరవేయడం రెవెన్యూ శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని రెవెన్యూ సేవలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అడహక్ కమిటీ చైర్మన్ ఫయాజ్ భాష (జిలాని )మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్లలో రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికలను వచ్చే నెలలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.రెవెన్యూ డే సందర్భంగా శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ, ఆదినారాయణలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సునీత, మండల సర్వేయర్ లక్ష్మణ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్ నిర్మల, ఏసుబాబు, టి. లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు దొర (రాజు), అలెగ్జాండర్, మాధురి, కార్యాలయ సిబ్బంది, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.




## నేడు యధావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

**ప్రజల అర్జీల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు**
**పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 21:**జూన్ 22వ తేదీ సోమవారం పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక), గ్రీవెన్స్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను యథావిధిగా నిర్వహిస్తున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సోమవారం ఉదయం 10.30 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, రంపచోడవరం, చింతూరు డివిజన్ల అధికారులు, మండల స్థాయి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్‌లో అన్ని మండలాల తహసీల్దార్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరవుతారని వెల్లడించారు.ప్రజలు తమ ఫిర్యాదులను ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, దరఖాస్తుల స్థితి తెలుసుకోవడానికి 1100 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు మండల స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాట్సాప్ గవర్నెన్స్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని, 9552300009 నంబర్‌కు ప్రజలు తమ ఫిర్యాదులను పంపించవచ్చని పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

## యువత రెండు గ్రూపులుగా విడిపోయి గొడవ





- యువతకు తల్లిదండ్రుల ముందు కౌన్సిలింగ్
- ఎస్ఐ రామకృష్ణ

**కూనవరం,పెన్ పవర్,జూన్ 20.**కూనవరం మరియు విఆర్ పురం మండలాలకు చెందిన యువత రెండు గ్రూపులుగా విడిపోయి అర్ధరాత్రి సమయంలో గొడవ పడుతున్నట్లు సమాచారం తెలియడంతో 15మంది కుర్రవాళ్లను కూనవరం పోలీస్ స్టేషన్ కు పిలిపించి తల్లిదండ్రుల సమక్షంలో ఎస్ఐ బి రామకృష్ణ కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రుల ముందు యువత మేమందరం ఎప్పుడు స్నేహభావంగా మెలుగుతామని, గొడవలకు వెళ్ళమని,అర్ధరాత్రి సమయంలో ఎటు తిరగమని ఇంటి వద్దనే ఉంటామని,ద్విచక్ర వాహనాలపై ఎప్పుడు తిరగమని, గ్రూపులుగా క్రియేట్ అవ్వమని మా తల్లిదండ్రులకు ప్రతిజ్ఞ చేస్తున్నామని అన్నారు.ఎస్ఐ రామకృష్ణ,తాసిల్దార్ ధర్మేందర్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ద్విచక్ర వాహనాలను వేగంగా నడపకూడదని అన్నారు.మీ బంగారు భవిష్యత్తు చెడు వ్యసనాలకు బానిసై పాడు చేసుకోవద్దని అన్నారు.మిమ్మలను కానీ పెంచిన తల్లిదండ్రులకు,పుట్టి పెరిగిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలని,చదువుపై శ్రద్ధ చూపాలని అన్నారు.మంచి ప్రవర్తనతో నడుచుకోవాలని తాసిల్దార్ కు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఆరోగ్యవంతమైన జీవనం యోగాతోనే సాధ్యం

**ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 21:**ఆరోగ్యవంతమైన జీవనం యోగాతోనే సాధ్యమని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానికే దక్కుతుందని తెలిపారు. యోగాతో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటుతోందని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఈ యోగా ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాకు నిత్యం కొంత సమయాన్ని కేటాయించి తమ జీవితంలో భాగం చేసుకోవాలని వివరించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని తెలిపారు. యోగాసనాల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు. కోల్ కతాలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమానికి సీపీఈఎస్ కు చెందిన డాక్టర్ సంధ్యారాణి సమన్వయకర్తగా వ్యవహరించారు. సాస్ సహాయకులు సంధ్యారాణి, సాయి రామ్ ఆచార్యులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందితో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ శీనివాసన్, డాక్టర్ జి.సంతోష్ కుమార్, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ జగన్మోహన్ రావు, డాక్టర్ తపస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సంస్థకు మహాప్రస్థానం వాహనం అందజేసిన వాసవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 21:**తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తాడేపల్లిగూడెం మానవత స్వచ్ఛంద సంస్థకు మహాప్రస్థానం వాహనం బహుకరించారు . సుమారు 13,50,000 రూపాయల వ్యయంతో ఈ వాహనానికి సంకూర్చడంతో పాటు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వాసవి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ , కార్యదర్శి కరస్పాండెంట్ చలంచర్ల సుబ్బారావు కోశాధికారి పేరూరు బాలకాశయ్య , జాయింట్ సెక్రెటరీ పాబోలు వెంకటేశ్వరరావు కాలేజీ డైరెక్టర్ కొల్లా సురేష్ మానవతా అధ్యక్షులు కర్రి రాజారావు , రాజేంద్రప్రసాద్ , చీఫ్ అడ్వైజర్ పైడికొండల సింధు , గట్టిం నవీన్ కిషోర్ , వాసవి ఇంజనీరింగ్ కళాశాల మేనేజర్ జూలూరి వాసు, చేకూరి బంగార్రాజు , యెగ్గిన శరత్ , మానేపల్లి శ్రీనివాసరావు , ఎల్ఐసి తిరుమళ్ళ పాండు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గతంలో మానేపల్లి శ్రీనివాసరావు 12 సంవత్సరాల క్రిందట తాడేపల్లిగూడెం మానవతకు ఈ మహాప్రస్థానం వాహనాన్ని బహుకరించారని నేడు ఆధునిక వాహన అవసరం కాగా వాసవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ముందుకు వచ్చి ఈ వాహనాన్ని బహూకరించడం అభినందనీయమని సింధు పేర్కొన్నారు

## యోగను జీవనంలో భాగం చేసుకోవాలి

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్







**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 21:**

ప్రతి వ్యక్తి యోగను జీవనంలో ఒక భాగంగా చేసుకొని ప్రతిరోజూ సాధన చేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జి రెడ్డి, రంపచోడవరం ఎమ్మెల్యే, లెజిస్లేటివ్ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీష దేవి, జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, ఆర్డీఓ కె. స్వాతి, డీఆర్ఓ పి. అంబేద్కర్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అష్రఫ్ అలీ, రాష్ట్ర మైనారిటీ కమిటీ సభ్యుడు షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని సూచించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ యోగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యోగా పట్ల అవగాహన పెంచి ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. యోగా భారతదేశానికి చెందిన అమూల్యమైన వారసత్వ సంపద అని, ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ యోగా మనసుకు ప్రశాంతతను, శరీరానికి దృఢత్వాన్ని అందిస్తుందని తెలిపారు. యువత యోగ సాధన ద్వారా ఏకాగ్రత పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా యోగా గురువు కథల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన పల్లాల బాల ప్రసాద్ రెడ్డి, జ్యోతి, శ్రీనివాస్ రామ్ సుశాంత్, సింధు, గొర్లె జగన్నాథరావులకు ముఖ్య అతిథులు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు....???



**గోకవరం పెన్ పవర్ జూన్ 21:--** శనివారం రాత్రి మండలంలో ఒక గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన ఆ గ్రామం చేరుకుని వివాహాన్ని అడ్డుకున్నట్లు సమాచారం. అయితే బాల్య వివాహం జరుగుతుందని సమాచారం తెలిసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా గోకవరం ప్రధాన రహదారికి తూర్పు వైపున ఉన్న ఒక గ్రామంలో బాల్యవివాహం జరుగుతుందని సంబంధిత శాఖల సమన్వయంతో అర్ధరాత్రి వివాహాన్ని అడ్డుకున్నట్లు ఈ వివరాలు బయటకు చెప్పడానికి ఏ శాఖ కూడా ముందుకు రాకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ( ఐసీడీఎస్ ) అధికారులు నైతిక బాధ్యతగా వివరాల తెలియ పరచడమే కాకుండా ఆయా గ్రామాలలో అవగాహన సదస్సులు కూడా నిర్వహించాల్సిన ఉన్న తూతూ మంత్రంగా ఏదో ఒక చోట ఫ్లెక్స్ పెట్టి ఫోటో తీసుకుని అవగాహన కల్పిస్తున్నట్లు చూపిస్తూ తమ విధులను నిర్వహిస్తున్నారు తప్ప కనీస బాధ్యతతో పని చేయడం లేదని విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. కోరుకొండ ఐసిడిఎస్ పరిధిలోని అనేక మంది స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సామాజిక వేత్తలు స్వచ్ఛందంగా పలు కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తున్న ఐసిడిఎస్ అధికారులు నియంతలలా ముందుకు వెళుతున్నారే తప్ప సామాజిక వేత్తలను సమన్వయ పరచుకుని ఇలాంటి బాల్యవివాహాలు జరగకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలను ఏమీ లేకుండా పోవడం పట్ల పలు అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## గోకవరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త

## కర్రి మణికంఠ బిజెపిలోకి చేరిక





**గోకవరం పెన్ పవర్ జూన్ 21:--**ఆదివారం ఉదయం గోకవరానికి చెందిన యువ వ్యాపారవేత్త కర్రీ సూర్య మణికంఠ కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సమక్షంలో బిజెపిలో చేరారు గోకవరం మండలంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతకు బాసటగా నిలుస్తున్నటువంటి కర్రీ సూర్య మణికంత నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల బిజెపి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై బిజెపి ద్వారా సమాజానికి సేవ చేయాలని సంకల్పంతో బిజెపిలో చేరారని మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొరతో సంప్రదింపులు జరిపి పార్టీలో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేయగా ఆదివారం ఉదయం మండలంలో సీనియర్ బిజెపి నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, సత్తి వెంకటరెడ్డి, కోనా వెంకట సురేష్ ల ఆధ్వర్యంలో కాకినాడలో జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సమక్షంలో కర్రీ సూర్య మణికంత బిజెపిలో చేరారు ఆయనకు జిల్లా అధ్యక్షులు పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు, బిజెపి సీనియర్ నాయకులు మట్ట మంగరాజు మాట్లాడుతూ కర్రి సూర్య మణికంత లాంటి యువ నాయకులు స్వచ్ఛందంగా బిజెపిలోకి రావడం శుభ పరిణామమని సూర్య మణికంత యువతను బిజెపి వైపు ఆకర్షించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు కర్రీ సూర్య మణికంత తో పాటు, కుప్పాల వీరబాబు గోపాల్ తదితరులు పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పీతా సత్యనారాయణ ఉంగరాల ఆది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి మహంకాళమ్మతల్లి లో రుత్విక్ లచే వరుణ యాగము.

### లోకకళ్యాణం కోసం వెల్లమిల్లి సిద్ధాంతి వెంకటేశ్వరావు సిద్ధాంతి






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 21:**తాడేపల్లిగూడెం ఏలూరురోడ్డులోని శ్రీదేవి మహంకాళమ్మతల్లి ప్రతిరూప ఆలయం వద్ద ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి లోకకళ్యాణం కోసం వెల్లమిల్లి సిద్ధాంతి వెంకటేశ్వరావు సిద్ధాంతి ఆధ్వర్యంలో రుత్విక్ లచే వరుణ యాగము నిర్వహించారు. యాగ అనంతరం ఏలూరు కాలవలో పసుపు, కుంకుమలతో యాగ ద్రవ్యములతో పూజలు నిర్వహించారు. ఈ వరుణయాగం ఏర్పాట్లను శ్రీదేవి మహంకాళమ్మతల్లి ఆలయ వ్యవస్థాపకులు యెగ్గిన నాగబాబు మరియు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ఉద్యాన విశ్వవిద్యాలయంలో యోగా దినోత్సవ వేడుకలు






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 21:**డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెంకట్రామన్నగూడెం ప్రధాన ప్రాంగణంలో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు విచ్చేసి, విద్యార్థులు, అధ్యాపకులతో కలసి యోగాసనాలు చేసి ప్రోత్సాహపరిచారు.

ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, " కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, గత 12 సం.లు గా జూన్ 21 వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా నిర్వహిస్తూ, ప్రపంచానికి కూడా యోగా ద్వారా ఆరోగ్యం అనే విలువను తెలియచేశారు. విద్యార్థులు తమ యౌవనకాలంలోనే యోగాసనాలు చేయడం ఒక క్రమమైన అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా ఆరోగ్యం, ఆయుష్షు వృద్ధి చెందుతాయి అని ఉపకులపతి తెలియచేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉద్యాన కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ఉపకులపతి అందించారు. జాతీయ సేవా పథకం యూనిట్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు– డా. సీఎచ్. రూత్ , డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ – డా. సి. మధుమతి, కళాశాల అసోసియేట్ డీన్ – డా. చలపతిరావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. చెన్నకేశవులు, డా. టి. నాగలక్ష్మి, డా. పి .ప్రణతి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తణుకు పట్టణానికి చెందిన యోగా శిక్షకురాలు కుమారి కార్తీక ఉష్రశ్రీ దుర్గా విద్యార్థులకు యోగాభ్యాసం చేయించారు.

## నగరంలో రెచ్చిపోతున్న దొంగలుఆరు ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ




**సీతానగరం, పెన్ పవర్, :21జూన్** ఇళ్ళ ముందు నిలిపిన ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన సీతానగరం మండలంలోని లంకూరూ చిన కోండేపూడి గ్రామల్లో శనివారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో సుమారు ఆరు ట్రాక్టర్ బ్యాటరీ చోరీకి గురయ్యాయి. గ్రామంలో నెల రోజుల్లోనే ట్రాక్టర్ల బ్యాటరీలు గత నెల రోజులుగా పది ట్రాక్టర్ల పైగా బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. అంటే దొంగలు ఏ స్థాయిలో రెచ్చిపోతున్నారు అర్థమవుతుంది. ఈ విధంగా బ్యాటరీ దొంగలు హడలెత్తిస్తున్నారు. వరుసగా జరు గుతున్న చోరీలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. ఉదయం వేళల్లో రెక్కీ చేస్తున్న దొంగలు రాత్రి వేళల్లో దొంగతనం చేస్తున్నారు. ఆరు ట్రాక్టర్ల బ్యాటరీలు సుమారు రూ.54,000ఉంటాయని బాధితులు వాపోతున్నారు. ఈ గ్రామంలోనే కాకుండా మండలంలో మరికొన్ని గ్రామాల్లో కూడా ఇలానే చోరీకి గురైనట్లు తెలుస్తోంది. పోలీసుల గస్తీ పెంచి చోరీలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

